# 2013 జనవరి, జన్మదిన సంచిక నుంచి

# ప్రత్యేక ఆకర్షణలు..!

## మంచి నవలల పునర్ముద్రణలు

*బహుళ పంచమి జ్యోత్స్న* - గొల్లపూడి మారుతి రావు

*అదిగో పులి* - మల్లాది వెంకటకృష్ణ మూర్తి

*ప్రేమ* - యండమూరి వీరేంద్రనాథ్

*????* - కొమ్మూరి సాంబశివరావు

## సరికొత్త నవలలు

ఆకాశానికి అటూ...ఇటూ..! - గంధం నాగరాజు

*ఐ* - వెల్చేరు చంద్రశేఖర్

*లంకె బిందెలు* - గబ్బిట కృష్ణమోహన్

# శీర్షికలు

టేకిట్ ఈజీ 2 - డొక్కా శ్రీనివాస ఫణికుమార్

మొపాస కథలు - అరిపిరాల సత్యప్రసాద్

సాహితీమూర్తుల సహవాసం - నరిశెట్టి ఇన్నయ్య

గతమెంతో ఘనకీర్తి - అలనాటి అపురూప వ్యాసాలు

గజల్ మహల్ - అద్దేపల్లి రామ్మోహన రావు

*మరిన్ని ఆసక్తి కరమైన శీర్షికల వివరాలు వచ్చే సంచికలో..*

***టేకిటీజీ-2 జనవరి 2013 నుండి...***

***ఏవిటిటా ? :***

టేకిటీజీ టూ ..ట

***ఎవరుటా ? :***

మళ్ళీ వాడే టండీ...

***ఎందుకుటా?:***

నలుగురూ అడుగుతున్నారుట..

***ఎవరా నలుగురు? వాళ్ళ అమ్మానాన్న వాళ్ళావిడా పిల్లానా ?***

కాదు మహాప్రభో, వీడి రాతలకి తోడు వీడికి ఒహ పేద్ద ఫేన్ ఫాలోయింగొకటి, వాళ్ళు అడగడవూ, వీడు రాయడవూను..

***మరిన్నాళ్ళూ ఏ పెద్ద గుర్రానికి పళ్ళు తోవాడు?***

అయ్యా, వాడి పళ్ళు కడుక్కోడానికే వాడికి తీరిక లేక, ఓ రోజు పైవరస, మరుసటి రోజు కింద వరస తోవుకుంటున్నాడుట. క్షణం తీరికా లేదు,దమ్మిడీ దాయవూ లేదు...

***ఇంతకీ కుదురుగా రాస్తాడంటావా ?***

ఏదో అలా అలా నెట్టు కొచ్చేస్తాడు లెండి మరో ఏడాదైనా..

***ఇంతకీ వేసుకుందావంటావా?***

అయ్యా, మీరు మరీ మొహమాట పెట్టేస్తున్నారు, సర్లెండి, ఈ సారికిలా కానిచ్చేహేద్దాం, ఏదీ సంక్రాంతి ఎపిసోడు ఇలా పట్రండి.....

*******

అంజేత సెగట్రీ, సెప్పొచ్చేదేటంటే, బందులు జేయించో,రైళ్ళాపించో,ఓడలు ముంచో,మరి కొన్నాళ్ళు రాపిత్తాను, నోటు జేసుకో...హలో...హలో..హలో..హలో...యెల్కం యెల్కం, రాండ్రాండి రాండి.., సెగట్రీ..బొండాలు...

*******